నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 2 మార్చి 2026 పేజీలు 8



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**కొత్తకోట సూర్యన్యూస్ :** కొత్తకోట మండలం, సంకిరెడ్డిపల్లి గ్రామం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, శివాజీకి సమకాలికుడు అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి పౌరుడికి తెలియజేసి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం సంకిరెడ్డిపల్లి గ్రామంలో, రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు, 33 కోటలను జయించి గోల్కొండను అధిరోహించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. ఏసియాలోనే బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి రాజుగా ఎదిగి చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడని అన్నారు. ఒకప్పుడు పాపన్న గౌడ్ చరిత్ర కేవలం పాటల రూపంలో మాత్రమే ఉండేదని, మాజీ డీజీపీ పేరారం రాములు అన్నయ్య లండన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి ఆయన చిత్రాన్ని తీసుకొచ్చి తెలుగు రాష్ట్రాలకు ఆయన చరిత్రను విస్తరించారని తెలిపారు. తెలంగాణలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గౌడలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. త్వరలో సంకిరెడ్డిపల్లి గ్రామానికి 45కుల సంఘాల నాయకు లను తీసుకొచ్చి భారీ సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఘన స్వాగతం – భారీ ర్యాలీ కార్యక్రమానికి ముందు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,



మిగతా 2లో

## మాదిగ అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలి

### - ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎం ఈ ఎఫ్ పట్టణంలోని అంబేద్కర్ అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ మాదిగ మాట్లాడుతూమాదిగ అమరవీరుల, త్యాగాలను, మాదిగ జాతి మరువదు, 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు, ఆ విజయాన్ని అంకితం ఇస్తున్నామని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకటించారని, మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిజాతికి, భవిష్యత్ తరాలకు, అందించడమే, నిజమైన నివాళులు, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలుగా అమలు చేసింది సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 58 కులాలకు సమాన న్యాయం చేసిందని. అమరులను ప్రతి మాదిగ బిడ్డ గుండెల్లో పెట్టుకోవాలి అని అన్నారు. ఎస్సి వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ మృతి వీరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు.. మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదని.మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తామని, భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్ర అందిస్తాం అని తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నాం మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కుటుంబానికి కోటి రూపాయలు , మూడు ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు.యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బా పరని వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని,వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటున్నామని 30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై 'మందకృష్ణన్న' పిలుపు మేరకు శ్రమించారని,

మిగతా 2లో

## ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అందుతుంది

### - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర. సూర్యన్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని వారి కళా సహకారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి రెడ్డి సూర్య తెలుగు దినపత్రిక మీడియాతో ముఖాముఖి మాట్లాడారు. గత 10.ఏండ్ల. పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏ ఒక్కటి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తూ వారి కళలను సహకారం చేస్తుందని నేడు కూడా శనివారం రాత్రి దేవరకద్ర మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశంలో పాల్గొన్నాను. అని వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి నిరుపేదలు ఎవరైనా సరే. ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం అని వారు తెలిపారు.

## మల్లికార్జున స్వామి పండగలలో పాల్గొన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మిడ్జిల్ మండలంలో వేముల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ గౌడ్ కుటుంబం నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి పండగలకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చివరి రోజు పసుపు బండారు పటం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం గత రెండు రోజుల క్రితం నూతన గృహప్రవేశం చేసిన మాలే బాల గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు మన్యం బాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మరియు రాజాపూర్ మండలల అధ్యక్షులు బేవిని పాండు,శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్,గ్రామ సర్పంచ్ కెంగూరి నాగమ్మ ఆంజనేయులు,ఉపసర్పంచ్ మాలే శ్రీనివాస్ గౌడ్, వాడ్యాల్ గ్రామ సర్పంచ్ చంద్రయ్యా గౌడ్, మండల ముఖ్య నాయకులు జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,గంజి కృష్ణ, శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మండల సోషల్ మీడియా మండల కన్వీనర్ మంద భీమ్ రాజ్, ముఖ్య నాయకులు మాలే లింగంగౌడ్, బెట్టరి కృష్ణయ్య,బేవిని శ్యామ్,శ్రీనివాసులు, రామకృష్ణ,పల్లెమోని నరేష్,లక్ష్మణ్ పవర్, తదితరులు పాల్గొనారు.

## ఆన్ లైన్ పేరుతో రైతులకు కష్టాలు

### - చదువు రాని రైతుకు ఆన్ లైన్ ఎలా!


### - ఈ పద్ధతి మాకొద్దంటూ రైతన్నల మొర

**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** ఆన్‌లైన్ పేరుతో రైతులకు కష్టాలు వచ్చి పడ్డావని రైతులు వాపోతున్నారు. యూరియా బస్తాలను ఫర్టిలైజర్ యాప్‌లో అందుబాటులో ఉంచగా, పెట్టిన మరుక్షణమే స్టాక్ మొత్తం అయిపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. రైతులు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం వద్ద వేచి ఉన్న దాదాపు 20 మంది

మిగతా 2లో


# వెన్నచర్ల మాజీ ఉప సర్పంచ్ గడ్డిగోపుల పర్వతాలకు ఘన నివాళి

## - కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలంలోని వెన్నచర్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డిగోపుల పర్వతాలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ, పర్వతాలు వెన్నచర్ల గ్రామ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని, గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని స్మరించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కోళ్ల సుదర్శన్, ఓర్సు నాగమ్మ, చిన్న సుల్తాన్, బైని శివలీల బాబు, మత్స్యకార సంఘం నాయకులు గేరి రాములు, పటేల్ రాములు, జంగం పెద్ద నాగరాజు, బై రాజు, బై సాయి, కాంగ్రెస్ నాయకులు రాజు, రవి తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 3న శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం మూసివేత






**మల్లకల్ సూర్య న్యూస్:** ఈనెల 3న ఫాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు చంద్రగ్రహణం కారణంగా ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 3న ఉదయం 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 4 గంటల వరకు మూసి ఉంచుతుందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం ఏడు గంటల లోపు స్వామివారికి సకల కైంకర్యాలు పూజలు నిర్వహించి మూసివేస్తారని మరుసటి రోజు అనగా బుధవారం ఉదయం నాలుగు గంటలకు దేవాలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారని తెలిపారు. కావున భక్తులు ఇట్టి కార్యక్రమానికి గమనించగలరని కోరడమైనది.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

కొత్తకోట మండల గౌడ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి నంసింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్లు శ్రీనివాస్ గౌడ్కు సత్కరించి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సుమారు 150 బైకులతో ర్యాలీగా గ్రామానికి చేరుకోగా మహిళలు బతుకమ్మతో స్వాగతం పలికారు. పాల్గొన్న నాయకులు: బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, ఆయిల్ వెంకన్న గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, మల్లపల్లి రామన్ గౌడ్, గద్దం తిరుపతన్న గౌడ్, శేఖర్ గౌడ్, ఆనంద్ గౌడ్, వెంకటన్న గౌడ్, రవీందర్ గౌడ్, నరేష్ గౌడ్, హరీష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సుదర్శన్ గౌడ్, నాగార్జున గౌడ్ పాల్గొన్నారు.

# ఆన్ లైన్ పేరుతో రైతులకు కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతుల్లో కేవలం ఒకరిద్దరికి మాత్రమే 2 నుంచి 4 బస్తాలు బుక్ అయ్యాయి. మిగిలిన వారందరికీ యాప్లో 'స్టాక్ నిల్' అని చూపించడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆన్లైన్ బుకింగ్ సిస్టమ్లో అనేక అవకతవకలు జరుగుతున్నా యని, అసలైన సాగుదారులకు ఎరువులు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు: కేవలం పాస్బుక్ ఆధారంగా కాకుండా, ఏఈఓలు నిర్వహించిన పంట సాగు సర్వే ఆధారంగానే యూరియా కేటాయించాలి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్లైన్ పై రైతులకు అవగాహన ఎందుకు ఉంటుంది అనే ఆలోచన ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు కోరారు.

# కుమ్మరోనిపల్లి మధ్య మాధవానిపల్లి మధ్య లింకు రోడ్డును ఏర్పాటు చేయాలి







**పదర. సూర్య న్యూస్.** అమ్రాబాద్ మండల పరిధిలోని కుమ్మరోని పల్లి మాధవానిపల్లి గ్రామాల మధ్య ఉన్న బాటను లింకు రోడ్డుగా ఏర్పాటు చేయాలని కుమ్మ రోని పల్లి మాధవానిపల్లి గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈబాట సరిగా లేని కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రోడ్డు ఏర్పాటు చేసినట్లయితే మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా బి కే తిరుమలాపూర్. బి కే ఉప్పునుంతల మాధవానిపల్లి. బి కే లక్ష్మాపూర్. లక్ష్మాపూర్ తాండ. వంగు రోని పల్లి గ్రామాల ప్రజలు అచ్చంపేట. మద్దిమడుగు తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఇక్కడనుండి వెళ్లారని రోడ్డు ఏర్పాటు చేసినట్లయితే ప్రయాణం సులువు అవుతుందని ప్రజలు అంటున్నారు. దీనికి తోడు వ్యవసాయ పనుల కోసం వెళ్లాలన్న ఇక్కడ నుండి వెళ్లాలని. ప్రస్తుతం అమ్రాబాద్ కు వెళ్లి పోవాల్సి వస్తుందని రోడ్డు వేసినట్లయితే ఆయా గ్రామాల ప్రజలకు పది కిలోమీటర్లు తగ్గుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుమ్మరోని పల్లి. మాధవానిపల్లి గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్డును ఏర్పాటు చేసి మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ విద్యాకమీషన్ ప్రతిపాదనలు అర్థరహితం : ఉపాధ్యాయ సంఘాలు



**పాలమూరు సూర్య న్యూస్:** ఉపాధ్యాయ ప్రతిష్ట దిగదర్చే విధంగా తెలంగాణ విద్యా కమిషన్ ప్రతిపాదన చేయడం అవమానకరమని, అర్థరహితమని ఉపాధ్యాయ సంఘాల నేతలు విమర్శించారు. తెలంగాణ ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసే లా ఉన్న తెలంగాణ విద్యా కమిషన్ ప్రతిపాదనలను ఖండిస్తూ ఆదివారం టీఎన్జీవో భవనంలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్, టి పి యూ ఎస్, ఎస్ ఎల్టిఏ,టీ పీఆర్టీయు, డిటిఎఫ్, టిపిటిఎఫ్, బీ టిఎఫ్, ఆర్ యు పీ పి టి ఎస్, టీ టీ యూ,బి సి టి ఏ, టి జియుఎస్, టిఆర్టిఎఫ్, టీజీ హెచ్ఎంఏ, టీఎస్ టి యు ,యూ టీ ఏ టీ ఎస్ ,ఎస్టీ యూ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. అకునూరి మురళి అందచేసిన తెలంగాణ విద్యాకమీషన్ రిపోర్ట్ లో ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించాలని, సమీక్షించాలని పేర్కొనడం అశాస్త్రీయమన్నారు. ధరలు వేయాలి బేరీజు వేసుకొని పి ఆర్ సి కమిటీ వేతనాలు నిర్ధారిస్తుందన్నారు. విద్య పట్ల మంచి అవగాహన ఉన్న వ్యక్తిగా మేధావిగా ఉన్న ఆకునూరు మురళి ఉపాధ్యాయుల శ్రమ విలువను తగ్గించడం కార్పొరేటు విద్యాలయాల్లో యజమానులు అనుకూల విధానాల అమలుపరిచే విధంగా ప్రజాస్వామ్య విలువలు లేకుండా సిఫార్సులు చేయడం విచారకరమన్నారు. విద్యా వ్యవస్థను బాగు చేసే సూచనలు ఆహ్వానిస్తున్నామని విద్యకి 20% కేటాయింపులు ఇవ్వాలని రిపోర్టులో ఉన్న అసంబద్ధ సిఫార్సులు వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు కే రవికుమార్, సురేంద్రనాథ్, సునీల్,మోహన్, శ్యాంబాబు, రవీందర్ గౌడ్, మహమూద్, నవీన్,గోపాల్, రాములు, బాలశంకర్, రాఘవేందర్, ధనుంజయ్, హిరాలాల్, జుర్రు నారాయణ,సతీష్,చెన్న కిష్టయ్య,రమకాంత్,సల్మాన్ ఖాన్,జగన్మోహన్ గౌడ్, నరసింహులు ఉన్నారు. వేతనాలు నిర్ధారించేది పి.ఆర్.సి. కమిటి ధరలు,వ్యయాలు బేరీజు వేసుకొని ఆ ప్రతిపాదికన అన్ని రకాల ఉద్యోగులకు ఇస్తుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అందరి కంటే ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉంటున్న ప్రస్తుత సందర్భంలో ఉపాధ్యాయులను కించపరిచే విధంగా సిఫార్సులు ఉండడం బాధాకరం, ప్రముఖ మేధావిగా విద్యపట్ల మంచి అవగాహన ఉన్న వ్యక్తిగా ఉన్న అకునూరు మురళి గారి నేతృత్వంలో విద్యాకమీషన్ ఉపాధ్యాయుల శ్రమకు విలువ తగ్గించడం, కార్పొరేట్ విద్యాలయాల్లో యాజమానుల అనుకూల విధానాలను అమలుచేసే విధంగా ఉపాధ్యాయులకు కనీస ప్రజాస్వామ్య విలువలు లేకుండా, మనోభావాలు దెబ్బతినే విధంగా సిఫార్సులు చేయడం విచారకరమని భావించారు. తెలంగాణ విద్యా కమీషన్ రిపోర్ట్ విద్యావ్యవస్థను బాగు పరిచే సూచనలు ఆహ్వానిస్తున్నామని,విద్యకు 20 శాతం కేటాయింపులు ఇవ్వాలని, దాని అమలుకు ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కావున రిపోర్ట్ లో ఉన్న అసంబద్ధ సిఫార్సులను వెనక్కి తీసుకోవాలని లేకపోతే నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా ూూూ సురేంద్రనాథ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ూఖఖీ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్,ూఖూ రాష్ట్ర నాయకులు సునీల్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్,ూ=ఖ జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు,ఞఖీ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్,ూఖీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మహమూద్,నవీన్,ూూూ ప్రధాన కార్యదర్శి గోపాల్,=ఖూ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు,దీఖీ జిల్లా అధ్యక్షులు కె.బాలశంకర్,దీజూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టి. రాఘవేందర్,ధనుంజయ,ఀ+ఖూ జిల్లా అధ్యక్షులు హీరాలాల్,ఞఖ జిల్లా అధ్యక్షులు జుర్రు నారాయణ,ూఖ జిల్లా అధ్యక్షులు సతీష్,ఀ+ఎహీూ జిల్లా అధ్యక్షులు చెన్న కిష్టయ్య,ఀ=ఖీ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమాకాంత్,ఖూూ యా జిల్లా అధ్యక్షులు సల్మాన్ ఖాన్,ూజుూ జిల్లా జగన్మోహన్ గౌడ్ ూఖ జిల్లా అధ్యక్షులు నర్సింలు సంఘాలు పాల్గొన్నారు.

# ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ వయసుకు మాత్రమే మనసుకు కాదు



**బిజినపల్లి సూర్యన్యూస్:** ఏ ఉద్యోగి కైనా నిర్ణీత వయసు వచ్చాక పదవీ విరమణ అనేది సహజమని, ఇది వయసుకు సంబంధించినది మాత్రమే కానీ అతడి వ్యక్తిత్వానికిగానీ, అతడి బాధ్యతలు, సమాజ సేవకు గాని అడ్డు రాదని వక్తలు పేర్కొన్నారు. వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన, జోగులాంబ గద్వాల జిల్లా కుర్వపల్లి వాసి శ్రీ గురు జానకి రాములు పదవీ విరమణ మహోత్సవము ఆదివారం నాడు అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నవోదయ విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది , రిటైర్డ్ సిబ్బంది,పూర్వ విద్యార్థులు, పేరెంట్స్, పిటిసి , జానకి రాములు బాల్య మిత్రులు, క్లాస్ మెట్లు కాలేజీ మెట్లు కురవపల్లి, కొరివిపాడు, గద్వాల మహబూబ్నగర్, హైదరాబాదు తదితర ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి వందలాదిమంది సమక్షంలో ఈ పదవీ విరమణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూశ్రీ జానకి రాములు మూడు దశాబ్దాలకు పైగా కేవలం నవోదయ విద్యాలయాలు ఉన్నాయి కాకుండా వివిధ ప్రాంతాలలోని చాలామంది విద్యార్థులకు భౌతిక శాస్త్రము పట్ల తనకు ఉన్నటువంటి నైపుణ్యాన్ని అవలీలగా బోధించి వేలాదిమంది విద్యార్థులను అత్యున్నత స్థానాలలో నిలిపినటువంటి ఘనత జానకిరాములకే దక్కుతుందని వక్తలు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ ప్రసాద్ ఆచార్యుల వేదమంత్రోచరణల మధ్య ఆశీర్వచనాలను అందజేయగా, దేవస్థానం మేనేజర్ శ్రీ చింతకింది శ్రీనివాసులు శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందజేసి సన్మానించారు. వట్టెం నవోదయ విద్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు శాస్త్రవేత్తంగా అత్యంత ఘనంగా జానకి రాములు దంపతులను సన్మానించారు. అనంతరము వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పూర్వ విద్యార్థులు బంధుమిత్రులు గజమాలలతో, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ జానకి రాములు ప్రసంగిస్తూ తన మూడు దశాబ్దాల ఉద్యోగ జీవితంలో తను ఎదుర్కొన్నటువంటి ఒడిదుడుకులను , విద్యార్థులను భౌతిక శాస్త్రం పట్ల ఆకర్షితులను చేయడానికి పడిన పాట్లను నెమరు వేసుకున్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు పట్టుదల అలవర్చుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నది తన జీవితమే నిదర్శనమని కాబట్టి విద్యార్థులు మొదటి నుండే తమకు ఏ సబ్జెక్టు పట్ల కాఠిన్యత ఉంటే దాన్ని పట్టు విడవకుండా కొనసాగిస్తే దానిలో నిష్ణాతులు కావడం తథ్యమని శ్రీ జానకి రాములు సూచించారు.దాదాపు ఐదు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమములో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

# మాదిగ అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నామని, 'త్యాగాలు విలువైనవి..'! జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మీాఖీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సౌట కాశిం ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి అంజి, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొయ్యల వెంకటేష్, అచ్చంపేట కౌన్సిలర్ అంతటి శివ,బిజెపి నాయకులు శంకర్, బీఎస్పీ నేత కృపాకర్,బుడగజంగల రాష్ట్ర నాయకులు మోతే రాజు, జగదీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండల్, అంజి, రాజశేఖర్, మహేష్, బుద్దుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జె.ఎస్.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కొత్తకోట పట్టణం సూర్యన్యూస్:** నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ పల్లవి కృష్ణారెడ్డి లను జె.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా, పుర కౌన్సిలర్లలో అందరికంటే భారీ మెజారిటీతో గెలుపొందిన 14వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే. బోయేజు, బీటెక్ పూర్తి చేసి కౌన్సిలర్‌గా పోటీ చేసి 6వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జె. సుభాష్ కుమార్తె జే. అఖిల, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 15వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన నారమన్ అయ్యన్న లను శాలువాతో పాటు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఉపాధ్యాయులు జే. భక్తరాజు, జే. అమృత రాజు, జే. దయానంద రాజు, జే. మహిమ రాజు, జే. సతీష్ రాజు, శ్యాం కుమార్, హాస్టల్ వార్డెన్ సంతోష్, కర్ణ కుమార్, రమేష్, జయరాజు, రాజు, ప్రభాకర్, అజయ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

### - కేకేసి రాష్ట్ర వైస్ చైర్మన్ దుగ్యాల వేణు



**చారకొండ, సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు, పేదలకు 100 రోజుల పని దినాలు కల్పించి వలసలను నివారించేందుకు గత యూపీఏ మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని అఖిల్ భారత అసంఘటిత కార్మిక (కేకేసి) రాష్ట్ర వైస్ చైర్మన్ దుగ్యాల వేణు, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలకు సంబంధించిన సదస్సు వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ కూలీలు, పేదలకు వ్యవసాయదారిత కుటుంబాలకు ఉపాధిని దెబ్బతీసేలా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వి బి జి రాంజీ గా మార్చి జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరుస్తున్నారని రాజ్యాంగబద్ధంగా పని హక్కులను తిరిగి అమలు చేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేకేసి హైదరాబాద్ జాయింట్ సహాయ కార్యదర్శి బాలకోటి, రుద్రాక్ష మల్లేష్, రూప్ సింగ్, కావలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విరిసిన అందాలు



**వీపనగండ్ల సూర్యన్యూస్:** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో మోదుగ చెట్లు విరబూసి ప్రకృతి సోయగాన్ని చాటుతున్నాయి. వసంత ఋతువు కొద్దీ రోజులలో ఆరంభం అవుతుండటంతో ఎండాకాలానికి ముందుగా పచ్చని ఆకులు రాల్చిన చెట్లపై ఎర్రటి మోదుగ పూలు విరగబూసి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. గ్రామాల చెరువుల వద్ద, పొలాల అంచుల్లో, కొండచరియలపై మోదుగ పూల ఎర్రటి వెలుగు పరచుకుని ప్రత్యేక అందాన్ని సంతరించుకున్నాయి. స్థానికులు ఈ పూలను సాంప్రదాయ కార్యక్రమాలు, పూజా కార్యక్రమాల్లో వినియోగిస్తుంటారు. ప్రకృతి ప్రేమికులు, యువత ఈ అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు. పర్యావరణానికి మోదుగ చెట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, హోలీ పండుగ రోజు చిన్నారులు మోదుగ పూలతో రంగులు తయారు చేసుకొని ఒకరిపై ఒకరు చల్లుకోవటం జరుగుతుంది.వసంత ఋతువుకు ప్రతీకగా భావించే మోదుగ పూలు ప్రతి ఏడాది ఇదే సమయానికి ప్రకృతిని రంగులమయం చేస్తున్నాయి.

# పెద్దకొత్తపల్లిలో ఘనంగా మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పదవీ విరమణ సభ

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్లో ఆదివారం మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిఆర్టియు మండల కమిటీ అధ్యక్షుడు శివుడు, ప్రధానకార్యదర్శి పరమేశ్వర్ ఆధ్వర్యంలో సత్కారవాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిఆర్టియు తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాసరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా, అనంతరం మండల ఎంఈఓగా అత్యంత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న బాధ్యతగల ఉపాధ్యాయుడని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో 37 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించి అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఘనత ఆయనదని తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా అదే ఉత్సాహంతో ప్రజలకు, విద్యార్థులకు, భవిష్యత్తు తరాలకు సేవలందించాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షునిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం రాష్ట్ర కమిటీలో స్థానం దక్కించుకునే స్థాయికి ఎదిగిందని గుర్తుచేశారు. విద్యా కమిషన్ చేసిన అసంబద్ధ సిఫారసులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకు సంఘం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొనడం సమంజసం కాదని, ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు తక్కువ జీతంతో ప్రారంభించి రిటైర్మెంట్ వరకు పెరుగుదల సాధించడం సహజమని, దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎంఈఓగా శ్రీనివాసరెడ్డి సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగిన విధానం అందరికీ ఆదర్శమని అన్నారు. తాను తొమ్మిది నెలలుగా మండలంలో పనిచేస్తూ ఆయన చిరునవ్వు, సహనంతో సమస్యలు పరిష్కరించే తీరును చూసి ప్రేరణ పొందినట్లు తెలిపారు.పిఆర్టియు జిల్లా అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన మార్గదర్శకుడు శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంఘానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తన సెలవులను సైతం త్యాగం చేసి పాఠశాలకు హాజరయ్యే కర్తవ్యనిష్ఠ కలిగిన ఉపాధ్యాయుడని గుర్తు చేశారు. మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బల్మూరి రామచంద్రరావు మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయుల సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కారం, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బెట్టరి రేణుక నాగరాజు, మండల అధ్యక్షుడు శివుడు, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, సాయి ప్రకాష్ రెడ్డి, సాయిరాం, ఉదయభాస్కర్, కర్ణ శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు సుదర్శన్, సువర్ణ, మహేష్ బాబు, లక్ష్మీపతి, శేఖర్ రెడ్డి, లలిత, భారతి, పద్మ, నవీనకుమారి, సంధ్యారాణి, పత్రికా విలేకరులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర పరిరక్షణలో ఉప్పరపల్లి సర్పంచ్ సేవలు ప్రశంసనీయం

### - పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలంలో ఉప్పరపల్లి గ్రామంలో 800 సంవత్సరాల నాటి శిథిల శివాలయాన్ని పరిరక్షించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి బొజ్జ గీత అమరేందర్ రెడ్డిని ప్రముఖ పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివ నాగిరెడ్డి అభినందించారు. సీఎం ప్రవాసి ప్రజావాణి స్టేట్ కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు ఆయన ఆదివారం గ్రామాన్ని సందర్శించి పురావస్తు అవశేషాలను పరిశీలించారు. గ్రామంలోని ఊర చెరువు ఒడ్డున గల వీరన్న గుడి, శివాలయం, అక్కడి శిల్పాలను పరిశీలించిన ఆయన, శివాలయంలో చాళుక్యులు కాలానికి చెందిన శివలింగం ఉన్నదని తెలిపారు. అలాగే వీరన్న గుడిలో కాకతీయులు కాలానికి చెందిన నిలువెత్తు వీరభద్రుని విగ్రహం, శివుని విగ్రహపు తల భాగం, ఆలయాల ముందు గోగ్రహణ ఘర్షణలో మరణించిన ఇద్దరు వీరుల శిల్పాలు, కాకతీయుల కాలపు నాగదేవత శిల్పాలు గ్రామానికి వెయ్యేళ్ల చరిత్ర ఉన్నదనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా శివాలయం ముందు ఉన్న బండలపై కొత్తరాతియుగానికి చెందిన రాతిగొడ్డళ్లు, అరగదీసిన ఆనవాళ్లను గుర్తించిన శివనాగిరెడ్డి అవి సా.శ.పూ. 4000 సంవత్సరాల నాటివని అభిప్రాయపడ్డారు.గ్రామ శివారులోని కస్పా బండ వద్ద భూమిలో కూరుకుపోయిన కందూరి చోళ భీమచోడుని శాసనాన్ని సర్పంచ్ గీత అమరేందర్ రెడ్డి జెసిబి సహాయంతో వెలికి తీయించగా, ఆ శాసనాన్ని పరిశీలించిన శివనాగిరెడ్డి మామిళ్ళపల్లి నరసింహస్వామి దేవస్థానంలో పూజలు, నైవేద్యాల నిర్వహణ కోసం గ్రామ భూమిని దానం చేసిన వివరాలు అందులో ఉన్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శిల్పి వెంకట్ రెడ్డి, పి. వీర శేఖరాచారి, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివసచారి, వార్డు సభ్యులు దామోదర్ రెడ్డి, వెంకటయ్య, పర్వతాలు, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, జగత్ రెడ్డి, తోటపల్లి వెంకటరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమేష్ గౌడ్, తోల్ల రాజు యాదవ్, ప్రదీప్ రెడ్డి, శేఖర్ గౌడ్, కత్తులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మాదిగ అమరవీరుల పోరాటాల, ప్రాణ త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ కు తోడ్పాటు అందించాయని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మాదిగ అన్నారు. ఆదివారం మాదిగ అమరవీరులకు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం దగ్గర వారిని స్మరించుకుంటూ గణమైన నివాళులర్పించి, జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగళ్ళ సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం మూడు దశాబ్దాలు పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు కన్నీటి నివాళులు అర్పిస్తూ మీరు రగిలించిన సమానత్వ జ్వాల నేడు విజయ దీపంగా వెలుగొందుతుందని అన్నారు. ఆరోజు మీరు చేసిన ఎన్నో ఉద్యమ పోరాటాల, ప్రాణ త్యాగల వలన ఈరోజు మాదిగ సమాజం ఎస్సీ వర్గీకరణ ఫలితాలను పొందుతున్నాయని అన్నారు. మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగాలు మరువలేనివని మాదిగ సమాజం మీ త్యాగాలను ఎల్లకాలం మదినిండా దాచుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ, నాయకులు గణేష్ మాదిగ, బరిగెల దేవయ్య, గుడ్లబాలయ్య, బరిగెల బుచ్చయ్య, సుకుమార్, మహేష్, పర్వతాలు, గోపాల్, తిరుపతి, లక్ష్మణ్ పవర్, అంజనేయులు, పోషయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ (పిఎన్) గ్రామంలో నూతన గ్రామ పంచాయతీకి భూమి పూజ



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్ (పిఎన్) గ్రామంలో ఆదివారం నూతన గ్రామపంచాయతీకి గ్రామ డిప్యూటీ సర్పంచ్ బొల్లంపల్లి రాము కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరం, వార్డుసభ్యులు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, మాజీ ఎంపీపీ రామనాథం, గ్రామ వార్డు సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ మాన్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల స్వయంసేవకులచే ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కండ శాఖ ఆధ్వర్యంలో మండల్ కండ కింద 11 గ్రామాల శాఖలు ధన్వాడలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రచారక్ భార్గవ్ పాల్గొని ప్రతి గ్రామంలో శాఖ జరిగే విధంగా హిందువులకు హిందువులు ఏకంగా ఉండాలని దేశభక్తి భావజాలాలు ధర్మం వైపు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ధన్వా డ కండ కార్య వాహ కావలి రవికుమార్ బాలరాజు హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్ విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు మరాటి నారాయణ మండల బిజెపి అధ్యక్షులు శివరాజు పాలన జరిగింది.ఆర్ఎస్ఎస్ శతాబ్ద ఉత్సవాల్లో భాగంగా ధన్వాడ మండల కేంద్రంలో,, మండల శాఖల సాంఘిక్ ,నిర్వహించడం జరిగింది ఇట్టి శాఖలో 11 గ్రామాల శాఖ జట్టులు పాల్గొనడం జరిగింది అలాగే 123 మంది స్వయం సేవకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా పి.సురేష్ ఎన్నిక



**పాలమూరు సూర్యన్యూస్:** వరంగల్ జిల్లా కేంద్రంలోని శ్రీరామ కళ్యాణమండపంలో జరిగిన తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభల్లో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ సమక్షంలో రెండోసారి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా పి.సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం పి.సురేష్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా, ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రతి ఆసుపత్రిలో సంగం నిర్మాణం చేస్తూ ఆసుపత్రి కార్మికుల సమస్యలపై తనదైన శైలిలో ఉద్యమాలు నిర్వహిస్తూ వైద్య రంగం ఉద్యోగులకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి,కార్మికుల జీతాల పెంపు పిఎఫ్ ఈఎస్ఐ సక్రమ చెల్లింపులు లాంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ గుర్తింపు తెచ్చుకున్న ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికల కావడం పట్ల ఏఐటిసి నాయకులు కార్మికులు అభిమానులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## వేరుశనగ క్వింటా రూ.9,869

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం 3,603బస్తాల వేరుశనగ రావడం జరిగింది.క్వింటాకు గరిష్టంగా రూ.9,869 ధరల బించగా, క్వింటాకు కనిష్టంగా రూ.4,279ధర పలికింది. అదేవిధంగా చింతపండు క్వింటాకు గరిష్టంగా రూ.11,090ధర లభించగా, కనిష్టంగా రూ.6,201ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## వైభవంగా కొనసాగుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం, మామిళ్ళపల్లిలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తుల మధ్య భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామికి మూర్తి హోమం నిర్వహించగా, వేద పండితులు రాజయ్య అయ్యగారు మరియు తిరువేంగళం అయ్యగారు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం జరిగే శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనురాధ దంపతులు మరియు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులు, ఎంపీ మల్లు రవి, పాల్గొంటారని ఉత్సవ కమిటీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ పానం సైదులు, పాలక మండలి సభ్యులు బుధగం శ్రీనివాసులు గౌడ్, చలమల గణేష్ గౌడ్, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, గ్రామ పెద్దలు అర్జున్ రావు, బాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలయ్య గుట్టపై ప్రత్యేక పూజలు

### - ముగిసిన తిరుమల కొండ ఉత్సవాలు



**లింగాల, సూర్యన్యూస్:** మండలకేంద్రమైన లింగాలశివారులోని చెన్నోని చెరువు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టపై వెలిసిన తిరుమలేశుని కొలుస్తూ శ్రీ తిరుమల కొండ ఉత్సవ కమిటీ బల్మూర్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన తిరుమల కొండ ఉత్సవాలు ఆదివారం లాంచనంగా అశేష భక్తజనం ప్రత్యేక పూజలు చేయడంతో ముగిసాయి. ఎంతో ప్రసస్తి కలిగి పూర్వకాలం నుండి తిరుమలయ్య గుట్టపై వెలసిన మహిమాన్వితుడైన తిరుమలేషుడికి ఆరాధిస్తూ బల్మూరు, లింగాల, అచ్చంపేట,నాగర్ కర్నూల్, తెలకపల్లి మండలాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు ఊరేగింపుగా తిరుమలేషుని ఉత్సావ విగ్రహాన్ని గుట్ట వద్దకు చేర్చారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం శనివారం రాత్రి తిరుమలయ్య గుట్ట దిగువ భాగాన చేరుకొని హరినామ కీర్తనలు, భజనలు చేస్తూ జాగరణ చేశారు. ఆదివారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో భక్తుల అతి కష్టం మీద తిరుమలయ్య గుట్ట నెక్కి స్వామివారి సన్నిధానంకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పూజారి తమటం సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుమలేశునికి అభిషేకాలు, కుంకుమార్చన, అఖండ దీపారాధన, ధూప దీపాల మధ్య పూజలు నిర్వహించారు. లక్నారం గ్రామానికి చెందిన దాతలు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తమటం సత్యనారాయణ, శ్రీ తిరుమల కొండ ఉత్సవ కమిటి బల్మూర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నూతన గృహ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

### - సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు
### - తాపీ మేస్త్రీల సంఘానికి నోటీసు అందజేత



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని గ్రామపంచాయతీ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు సూచించారు. మండల కేంద్రంలో ఇటీవల అనుమతి లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయనే సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇంటి యజమానులు ముందుగా గ్రామపంచాయతీ నుండి సరైన నిర్మాణ అనుమతులు పొందిన తరువాతే పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు, నిర్మాణాల నిలిపివేత వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. తాపీ మేస్త్రీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమతి పత్రాలు పరిశీలించిన తరువాతే పనులు చేపట్టాలని సూచించారు. యజమానులకు తెలియకపోయినా మేస్త్రీలు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించి సరైన మార్గంలో నడిపించాలని కోరారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రతి ఒక్కరి సహకారంతోనే సాధ్యమని, నిబంధనలు పాటిస్తేనే గ్రామం ప్రణాళికాబద్ధంగా ఎదుగుతుందని తెలిపారు. ఇప్పటికే గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. అనుమతి లేని నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేస్తూ, ప్రజలు ఇప్పటికైనా గ్రామపంచాయతీకి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెట్టరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం క్రిస్టియన్ కార్పొరేట్లకు ఘన సన్మానం




**పాలమూరు సూర్య న్యూస్:** ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్నికైన ముస్లిం, క్రిస్టియన్ కార్పొరేటర్‌లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూసుఫ్ బిన్ నాసర్ అధ్యక్షతన మహబూబియా హాల్‌లో ఆదివారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆల్మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్,రఫీక్ పటేల్, ఎండి రహీం, బాబర్ షేక్ మొహమ్మద్, నిజాముద్దీన్, షేక్ హబీబ్, సయ్యద్ నూరుల్ హాసన్, సమద్ ఖాన,సీ. జెబెన్‌హర్, కార్పొరేటర్లు ఫక్రుద్దీన్ ఖురేషి,మొహమ్మద్ అవేజ్ అహ్మద్,ముహమ్మద్ ఫయాజ్, షబ్బీర్ అహ్మద్, మొహమ్మద్ జహంగీర్, కలీమ్ ఉల్లా,హుసేని, మొహమ్మద్ ముజీబ్, ఉమరుల్లాకొత్వాల్, ఏం డీ ఇమ్రాన్,షరీఫ్. సీ.బీ.పూజిత, గులాం అహ్మద్, జహీర్ సల్మాన్, షరీఫ్‌లతో పాటు ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా ఖాద్రి, హబీబ్ అబ్దుల్ రెహ్మాన్ కోశాధికారి ఎండి రషీద్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అక్రమాలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



**పాలమూరు సూర్యన్యూస్:** పేద ప్రజల కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ విషయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల విషయంలో కొంతమంది సొమ్ము చేసుకుని పక్కదారి పాటించే ప్రయత్నం చేశారని, మహబూబ్‌నగర్ రూరల్ మండల్ 2024 -25 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలు జరిగాయని సామాజిక తనకి లో వెల్లడైందని తెలిపారు. అవినీతికి పాల్పడిన గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## టైక్వాండో తుటాలు... కిక్ కోడితే పతకాలు



**కొత్తకోట సూర్య న్యూస్:** హైదరాబాద్‌లోని ఇటివాలా గచ్చిబౌలి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ తైక్వాండో పోటీలకు వనపర్తి నుండి 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సీఎం కప్‌లో మొత్తం 27 పార్టిసిపేట్ చేయగా, అందులో 2 సిల్వర్ మెడల్స్ మరియు 4 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. విజేతలను మరియు కోచ్‌లను కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పి.అరుణశ్రీనివాస్, వైస్ చైర్మన్ పి.పల్లవికృష్ణారెడ్డి సన్మానించారు ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ డా.పి.జె.బాబు, కౌన్సిలర్లు ఎన్.జె. బోయేజు, సలీమ్, సుధరామోహన్ రెడ్డి, చంద్రకాంత్, జె.అఖిలాసుభాష్, రవీందర్రెడ్డి, మురళీయాదవ్, బాదం వెంకటేశ్వర్లు,వనపర్తి తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు: నరేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి మరియు సీనియర్ మాస్టర్ పి.నరేందర్, డి.పెంటన్నలు కోచ్‌లు వి.పరుశురాములు, వి.శివశంకర్.ఎం.రవి లను మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో విద్యార్థులు 100% మార్కులు సాధించాలి



**పెద్దమందడి సూర్యన్యూస్:** మండల పరిధిలోని మోజర్ల మద్దిగట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులు ఎస్ఎస్సి విద్యార్థులు 100% మార్కులు సాధించాలని ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్‌రావు అన్నారు ఉమ్మడి జిల్లాలోని మన పాఠశాలను ముందుండాలని అన్నారు విద్యార్థులు 100% ఉత్తీర్ణమిత ఉండి అధిక మార్కులు సాధించాలని ఉమ్మడి జిల్లాలోని మన పాఠశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించి పేరు ప్రతిష్ట తీసుకురావాలని కోరుకునేది ఉదయం సాయంకాలం స్టడీ పవర్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు విద్యార్థులు చక్కగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని అన్నారు మొదటి గట్టు పదో తరగతి మార్కులు అధిక మార్కులు సాధిస్తే పై చదువులకు వెళ్లి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు

## ఆరంగావైభవంగా ముక్కోటిమైసమ్మ జాతర

### - అమ్మవారికి బోనాలతో కోడిపుంజులతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు


### - అమ్మవారి జాతరకు భారీగా తరలివచ్చిన భక్తజనం



**మహమ్మదాబాద్, నవార్యన్యూన్:** మండ లపరిధిలో నంచర్ల గ్రామం లోని ఆదివా రంనాడు ముక్కోటి మైసమ్మ జాతరను గ్రామస్తులు ఘనం గా నిర్వహిం చారు. సందర్భంగా, గా ధిర్యాల్ చౌదర్ప ల్లి,రుసుంపల్లి, మంగంపేట్, ఆయా గ్రామస్తులు అమ్మవారి జాతరకు భారీగా తరలివచ్చి అమ్మవారికి బోనాలతో కోడిపుంజులతో మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామస్తులు భక్తులు నాయకులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

### - రోడ్లపై వాహనదారుల అవస్థలు
### - నీడ కోసం ఆరాటం



**మల్దకల్ సూర్య న్యూస్:** మండలంలో ఈ ఏడాది వేసవి తీవ్రత రోజుకు పెరుగుతోంది. ఉదయం నుంచే మండే ఎండలు మొదలవడంతో రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే, మే నెలలో ఎండలు ఎలా ఉంటాయని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు బయటకు వెళ్లాలంటే తప్పనిసరిగా తలకు క్యాప్, మాస్క్, స్కార్ఫ్ లు ధరించడం సాధారణంగా మారింది. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం కష్టమైపోయింది. కొందరు సూర్యరశ్మి నుంచి రక్షణ కోసం పూర్తిగా ముఖం కప్పుకొని ప్రయాణిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో బస్ షెల్టర్ లేకపోవడం, ప్రయాణికులు నిలబడేందుకు చెట్లు కూడా తక్కువగా ఉండటం వల్ల ప్రజలు ఎండలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెమటలు కారుతూ వాహనాల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎండ తాకిడితో దాహం




తీర్చుకోవడానికి ప్రజలు ఎక్కువగా కొబ్బరినీళ్లు, పుచ్చకాయ మొక్కలు, చల్లని జ్యూసులు తాగుతూ ఉపశమనం పొందుతున్నారు. మండలంలో ఉన్న కొబ్బరి పండ్లు, జ్యూస్ సెంటర్ల వద్ద కస్టమర్ల రద్దీ పెరిగింది. ప్రజల అభిప్రాయం ప్రకారం మల్దకల్ మండలంలోని గ్రామాలలో మరిన్ని చెట్లు నాటడం, ప్రధాన ప్రాంతాలలో బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయడం అత్యవసరమని ప్రజలు కోరుతున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అవసరం లేకుండా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు.


---

# గ్రామ దేవత గుడి స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టేందుకు ప్రభుత్వ అధికారుల ప్రయతనాలు

### - ప్రభుత్వ భూమిపై అక్రమ సర్వేలు?
### - ప్రభుత్వ అధికారులపై ప్రజల్లో తీవ్రఆగ్రహం

**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామం లోని సర్వే నెంబర్ 1 లో ఉన్న గ్రామ దేవత లక్ష్మమ్మ / మహా లక్ష్మీదేవి అవ్వ గుడి స్థలం విషయంలో తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామస్తుల కథనం ప్రకారం, ఈ భూమి గతంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన భూమిలో భాగం కాగా, మిగిలిన 9 సెంట్ల స్థలం గుడి అవసరార్థం ఖాళీగా ఉంచబడింది. ఈ విషయమై రెండు సంవత్సరాల క్రితం మండల ఎమ్మార్వో గ్రేసిభాయ్ సమక్షంలో సర్వే చేసి సర్వే రిపోర్ట్‌లో ప్రభుత్వ ఖాళీ భూమి అని నమోదు చేసినప్పటికీ, ఇటీవల అక్రమంగా మరోసారి సర్వే చేయించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, పంచాయతీ సెక్రెటరీ




మరియు కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల రాజకీయ మద్దతుతో, ఈ గుడి స్థలాన్ని ఒక ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని గ్రామంలో చర్చ నడుస్తోంది. ఈ అక్రమ సర్వేలు మరియు చర్యలపై గ్రామస్తులు వివరణ కోరుతూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. దీంతో గ్రామంలో ఇందులో అంతర్గతంగా తప్పుడు సర్వేలు జరుగుతున్నాయా? అనే సందేహాలు ప్రజల్లో బలపడుతున్నాయి. ఇప్పటికే ఈ భూమి విషయంలో బెదిరింపులు, పోలీస్ జోక్యం, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, అక్రమ సర్వేలు గ్రామ శాంతిభద్రతలకు ముప్పుగా మారుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ దేవత గుడి స్థలాన్ని కాపాడాలని, అక్రమ సర్వేలను తక్షణమే రద్దు చేసి, ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్థాయి విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

---

# బిఆరెస్‌లో భారీ చేరికలు

### - బీజేపీ నుంచి 20 మంది నాయకులు గులాబీ గూటికి

**చిన్నంబావి సూర్య/ మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ పార్టీకి చెందిన కొప్పునూర్ గ్రామ నాయకులు 20 మంది, అలాగే వెల్లటూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమం కోల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకుడు అభిలాష్ రావు సమక్షంలో జరిగింది. చేరికైన నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు పెద్దపీట వేసే పార్టీ బీఆర్ఎస్ అని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అభిలాష్ రావు కూడా మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆచారిని విమర్శించే ముందు తమ స్థాయిని గుర్తించుకోవాలి

## – బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నింగ్యారి యాదగిరి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 01): విద్యార్థి సంఘం నాయకులు మొదలు బిజెపి రాష్ట్ర నేతగా, జాతీయ బీసి కమీషన్ సభ్యులుగా తల్లోజు ఆచారి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల మేలు అహర్నిషలు ఉద్యమించారని బిజెపి దళితమోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి అన్నారు. తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్ పదే పదే సోషల్‌మీడియా వేదికగా ఆచారిని విమర్శించడం సబబు కాదని, ప్రజాభిమానం కలిగిన తల్లోజు ఆచారిని విమర్శించేముందు తన స్థాయిని గుర్తుంచుకోవాలని నింగ్యారి హితవుపలికారు. కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో ఆదివారం బీజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి నింగ్యారి యాదగిరి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో బిజెపి ఆచారి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల సాధనలో ప్రజలతో కలిసి భాగస్థులయ్యారని, కల్వకుర్తి డివిజన్ కోసం అనేక పోరాటాలు చేసిన ఆచారి , కెఎల్ఐ భూ బాధితులకు పరిహారం ఇప్పించడంలో, గౌడన్నలకు గీతావృత్తి లైసెన్స్‌ల జారీకి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా కడ్తాల్, ఆమనగల్, వెల్దండ మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు ఆచారితోనే సాధ్యమైందన్నారు. ఆమనగలు పట్టణ అభివృద్ధి కోసం ఆచారి ఎంతో కృషి చేస్తున్నారని, నమ్మిన సిద్ధాంతం కోసం ఒకే పార్టీని నమ్ముకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ఆచారిని విమర్శిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రజల మనిషి ఆచారిని విమర్శించే స్థాయి పూటకో పార్టీ మారే ఉప్పల వెంకటేష్‌కు ఏమాత్రం లేదని, ఇకపై ఆచారి గురించి తప్పుగా మాట్లాడితే నియోజకవర్గ ప్రజలు ఉప్పలకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని నింగ్యారి యాదగిరి ధీమా వ్యక్తం చేశారు.

# మునిసిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణుల శ్రమ వెలకట్టలేనిది : కౌన్సిలర్ పాపిశెట్టి రాము

అమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్01) మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన బిఆర్ఎస్ శ్రేణుల శ్రమ వెలకట్టలేనిదని ఐదో వార్డ్ కౌన్సిలర్ పాప్ శెట్టి రాము అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు తో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి అధికార పార్టీ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను 8 వార్డులలో ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపించిన స్వార్థ రాజకీయాలతో చైర్మన్ పదవి దక్కకుండా చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని చెప్పారు. కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడకుండా అండగా నిలిచినందుకు ఆయన ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో శ్రీను నాయక్, సతీష్, కిరణ్, శేఖర్, దేవేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాలాపూర్ పీఎస్ పరిధిలో మహిళ గల్లంతు

### రాత్రి ఇంటి నుంచి వెళ్లిన కూలీ కార్మికురాలు.. పోలీసుల దర్యాప్తు



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 01): బాలాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో కూలి కార్మికురాలైన మహిళ గల్లంతైన విషయాన్ని కలకలం రేగింది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎం సుధాకర్ వెల్లడించిన వివరాలు... గ్రామంలోని గవర్నమెంట్ స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న కొమిరి శారద (38) అనే మహిళ గత కొన్ని రోజులుగా గల్లంతైనట్లు సమాచారం. వృత్తిరీత్యా కూలీ పనులు చేసుకునే శారద, తేదీ 26 ఫిబ్రవరి 2026 నాడు రాత్రి సుమారు ఒకటి గంటల సమయంలో తన భర్త, పిల్లలతో స్వల్ప గొడవకు దిగిన అనంతరం అలిగి ఇంటి నుంచి బయటకు వెళ్లిందిని, ఆ తర్వాత ఆమె తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆయన తెలిపారు.ఈ ఘటనపై ఆమె భర్త కొమిరి యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. మహిళ ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువుల ఇళ్లు, పనివేళల్లో వెళ్లే ప్రదేశాల్లో విచారణ కొనసాగుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శారద సాదాసీదా స్వభావం కలిగి ఉండి, సాధారణంగా కూలీ పనుల కోసం స్థానిక ప్రాంతాల్లో తిరుగుతూ ఉండేదని తెలిపారు. ఆమె గల్లంతు కావడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పై ఫోటోలో కనిపిస్తున్న మహిళ గురించి ఎవరికైనా ఏవైనా వివరాలు లేదా సమాచారం తెలిసినట్లయితే, వెంటనే బాలాపూర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించి తెలియజేయాలని పోలీసులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మీ చిన్న సమాచారం కూడా ఒక కుటుంబానికి ఆశా కిరణంగా మారవచ్చని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సహకారంతో గల్లంతైన మహిళను సురక్షితంగా గుర్తించే ప్రయత్నం మా పోలీస్ సిబ్బంది చేస్తున్నారని పేర్కొన్నారు.


# ప్రజా సేవే అంకితభావం

### - సొంత నిధులతో ఊరి వాగుకు మరమ్మత్తులు - మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 01) వర్షాకాలంలో కురిసిన వర్షాల కారణంగా వాగు దెబ్బతిని ప్రజా రవాణాకు ఇబ్బందిగా మారిందని గుర్తించి వెంటనే స్పందించిన మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ తన సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... అనునిత్యం వ్యవసాయ రైతులు వాగు దాటి వెళ్లలేని పరిస్థితి నెలకొందని, దానివల్ల వారు సకాలంలో పంటను మార్కెట్ కు తరలించలేని పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని దానివల్ల వారు తీవ్ర నష్టం చవిచూస్తున్నారని. అలాగే వచ్చే ఉగాది పండగ పురస్కరించుకొని గ్రామంలో శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఉత్సవాలు (జాతర) జరుగుతాయని అధిక సంఖ్యలో భక్తజనం వచ్చే దారి సరిగా లేకపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఈ మరమ్మత్తుల వల్ల ప్రజ రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలిగామ? కొమరబండ ఉమ్మడి మాజీ సర్పంచ్ ఆవంచ దేవేందర్ రెడ్డి, నాయకులు కుమ్మరి జంగయ్య,గంధం రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్




గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 01) సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ కి ముఖ్య అతిథులుగా డి ఆర్ డి ఎల్ శాస్త్రవేత్త మురళీమోహన్ గడే, మండల విద్యాధికారి సునీల్ కుమార్, గౌతమ్ మోడల్ పాఠశాలల చైర్మన్ వెంకట నారాయణ పాల్గొన్నారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులలోని నైపుణ్యాలను వెతికి తీసి ఇలాంటి ఎగ్జిబిషన్లు పెట్టడం వలన వారికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. వివిధ రకాల వస్తువులను సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ నేటి సమాజానికి అవసరమైన వివిధ రకాల ప్రదర్శనలు ఇవ్వడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజు విగ్రహాన్ని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 01): లింగ స్వరూపుడుగా కొలిచే పోతురాజు విగ్రహాన్ని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని బైరాగిగూడ గ్రామపంచాయతీలో కొంతమంది దుష్టశక్తులు గ్రామంలో నెలకొన్న పోతురాజు విగ్రహాన్ని జెసిపితో తొలగించారని గత 50 సంవత్సరాలు నుండి బోనాలు, పూజలు అందుకుంటున్న లింగన్న విగ్రహాన్ని తొలగించడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన చెందారు ఇట్టి దుస్థితికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# మాదిగ అమర వీరులకు ఘన నివాళి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 01)ఎస్ సి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు ఆదివారం ఆమనగల్లులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన సురేంద్ర, దామోదర్, మహేష్, భారతి ల చిత్రపటాలకు జోహార్లు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ వారి ప్రాణ త్యాగం ఫలితం గానే వర్గీకరణ సాధ్యమైందని వివరించారు. మాదిగ జాతి జీవించి ఉన్నంత వరకు వర్గీకరణ కోసం అమరులైన వారి త్యాగాన్ని మరువలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మంద రాకేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు వసుపుల శ్రీరాములు మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ జంతుక విజయ్ కుమార్ మాదిగ, లక్ష్మణ్ సామ్సన్, జంతుక శ్రీశైలం, అధ్యక్షుడు చెక్క రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెపోగు మల్లేష్, పులి కంటి మైసయ్య, వసుపుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో పొడగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన కడ్తాల్ పోలీసులు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 01): ఆర్టీసి బస్సులో సెల్ ఫోన్ పొడగొట్టుకున్న మహిళకు కడ్తాల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంతో వ్యవహరించి సదరు మహిళకు తిరిగి సెల్ ఫోన్ అప్పగించడం జరిగిందని కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామానికి చెందిన మంతాపురం భవాని ఆదివారం హైద్రాబాద్ ఎంజిబిఎస్ నుండి కల్వకుర్తికి వెళ్లే ఆర్టీసి బస్సులో తన సెల్‌ఫోన్ పోడగొట్టుకోవడం జరిగింది. కడ్తాల్ బస్టాప్‌లో దిగి తన ఫోన్ లేదని చూసుకొన్న భవాని వెంటనే డయల్ 100 కాల్ చేయడంతో పెట్రోలింగ్ సిబ్బంది కానిస్టేబుల్ శేఖర్, హోం గార్డ్ శ్రీశైలంలు టిజిఎస్ ఆర్టీసి ఆన్‌లైన్ హెల్ప్‌డెస్క్ ద్వారా సదరు మహిళ బస్‌టికెట్ సహాయంతో కండక్టర్ మొబైల్ నంబర్ కనుక్కొని బస్సులో పొడగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను వెతికించి పోలీస్‌స్టేషలో భవానికి అప్పగించినట్లు సి.ఐ వివరించారు. మహిళ సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించడంలో కృషి చేసిన పెట్రోలింగ్ సిబ్బందిని ఈ సందర్భంగా కడ్తాల్ సి.ఐ గంగాధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ జివెల్ నరసింహారావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బల్మూరు మండలానికి రానున్న టాలీవుడ్ నూతన దంపతులు

**అచ్చంపేట సూర్యన్యూస్:** నేడు సోమవారం టాలీవుడ్ స్టార్స్ విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం తుమ్మన్ పేట గ్రామానికి రానున్నారు ఇటీవల ఏడు అడుగుల బంధంతో ఒకటైన విజయ్ రస్మిక జంట దేశంలోని అనేక రాష్ట్రాల్లో మిఠాయిలు పంచుతూ ఆలయాల లో అన్నదానం చేస్తూ తమ వివాహాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్, గుజరాత్, యూపీ,అస్సాం, రాష్ట్రాల్లోనూ పలు ఆలయాల్లో ఈజంట అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా లోని బల్మూరు మండలం తుమ్మలపేట లోని వారి ఫామ్ హౌస్ లో సత్యనారాయణ వ్రతం, రిసెప్షన్ చేయనున్న సందర్భంగా ఆదివారం వారికి సంబంధించిన బంధువులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు సిని ప్రముఖులు హాజరుకానున్నారు.

## రోడ్డు ప్రక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మలను మార్చాలని వినతి



**బిజినపల్లి సూర్య న్యూస్/** మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి ట్రాన్స్ఫర్మర్ ప్రమాద భరితంగా ఉందని దానిని అక్కడి నుండి తొలగించాలని కోరుతూ ఆదివారం చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు విద్యుత్ ఏఈ శ్రీనివాస చారికి వినతిపత్రం అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ. రోడ్డు ప్రక్కన ట్రాన్స్‌ఫార్మరములు ఉండటం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల ట్రాన్స్‌ఫార్మలను సురక్షిత ప్రదేశాలలో ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలని కమిటీ సభ్యులు కోరినారు. అందుకు ఏఈ శ్రీనివాసాచారి స్పందించి తగ్గు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జీహెచ్ఎంసీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు కాట్రావత్ గోపాల్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని దేవదారికుంట గ్రామపంచాయతీ పరిధిలో గుట్టమీద తండాకు చెందిన సోమ్లా ఇటీవల మృతి చెందారు. మృతుడి కుమారుడు సభావత్ బాలు ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కాట్రావత్ గోపాల్ మృతుడి కుటుంబానికి రూ. 5,000లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడవ పాండు నాయక్, నేనావత్ మాన్యా నాయక్, రామావత్ జగన్, రామావత్ రాజేష్ తదితర పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ రామ్ నారాయణ తండ్రి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు




**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలంలోని మాజీ సర్పంచ్ రామ్ నారాయణ శెట్టి తండ్రి క్రీ:శే: మెలిశెట్టి చంద్రమౌళి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘననివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తెలుగు సత్యం, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, రవీందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్



**ధన్వాడ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ధన్వాడ మండల కేంద్రంలో వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి చర్యలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తాయని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలి, వేగ పరిమితిని మించకూడదని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా మానుకోవాలని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షితమైన డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు భవిష్యత్తుపై దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయులు



**దేవరకద్ర సూర్య న్యూస్** .దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలోనీ స్థానిక గ్రంథాలయంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు గ్రామానికి సంబంధించిన ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం ఆదివారం రోజు నిర్వహించారు. బోర్డు ఎక్సమ్ ఎలా రాయాలి, టెన్త్ తర్వాత ఏ కోర్సు చేస్తే బాగుంటుందనే దానిపై విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. చదువుతోపాటు నైపుణ్యాలు మెరుగుపరుచుకో వాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడితే జీవితంలో అనుకున్న లక్ష్యం చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఎక్సమ్ ప్యాడ్స్, పెన్నులు మరియు స్కేల్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు, ఉపాధ్యాయులు గెజిటెడ్ హెచ్ఎం జంగం నాగేశ్వరయ్య,హిందీ స్కూల్ అసిస్టెంట్ పట్నం చెన్నయ్య, సోషల్ స్కూల్ అసిస్టెంట్ బంగారి వెంకటేష్,గ్రంథాలయ నిర్వాహకులు కుమ్మరి నరేష్, విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్‌తో మరణించిన యువకుడు కుటుంబని పరమశించిన కటం ప్రదీప్ కుమార్ గౌడ్



**దేవరకద్ర సూర్యన్యూస్:** దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో యువకుడు గడ్డమీదినరేష్ విద్యుత్‌షాక్‌తో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కాటం ప్రదీప్ కుమార్ గౌడ్. నరేష్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి దహన సంస్కారాల నిమిత్తం తనవంతుగా 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. వారి వెంట రాందాస్ శ్రీకాంత్ యాదవ్. జెట్టి నరసింహ రెడ్డి .కుర్వ శ్రీను, సిరాజ్., మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..

## చిన్నపిల్లలు వాహనాలు నడపరా దు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి ఎస్సై జలంధర్ రెడ్డి



**పెద్దమందడి సూర్య న్యూస్ :** 17 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులు వాహనాలు డ్రైవింగ్ చేయరాదు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై జలంధర్ రెడ్డి అన్నారు రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ద్వీచక్ర వాహనాలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు తప్పనిసరిగా బండి కాగితాలు కలిగి ఉండాలి మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదు త్రిబుల్ సవారి ఎల్లరాదు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా చూసుకుని వెళ్ళాలి బేగం తగ్గించి ప్రాణాలను కాపాడుకోవాలి ముందు జాగ్రత్తగా ఆలోచించి సెల్పులు మాట్లాడుతూ వాహనాలు నడపరాలు వేగం కన్నా ప్రాణం ముఖ్యం రోడ్డు ప్రమాదాలకు గురికాకండి అని పెద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డి అన్నారు

## దిండి రామచంద్రయ్యకు ఘన నివాళులు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం తిప్పుడంపల్లి గ్రామంలో ఆదివారం దిండి రామచంద్రయ్య దశ దినకర్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై ఘన నివాళులు అర్పించారు. లైన్స్ క్లబ్ ఈసీఐఎల్ కార్యదర్శిగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేసినారని ,పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, రిటైర్డ్ డిఐజి రతన్, రాష్ట్ర సాగర సంగం నాయకులు మారుతి రావు, ఆంజనేయులు,నాయకులు ఉప్పరి శేఖర్, వనపర్తి సాగర్ కమిటీ సభ్యులు, లైన్స్ క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన పాలకవర్గానికి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిదీవెనలతో ఆత్మకూరును అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు మొగిలి శ్రీధర్ గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి రాజేష్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, ఒకటో వార్డ్ కౌన్సిలర్ తిరుపతి, మూడవ వార్డు కౌన్సిలర్ లలితా నరేందర్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ శంకరమ్మ, ఐదో వార్డ్ కౌన్సిలర్ దండు శ్రీనివాసులు, ఆరవ వార్డు కౌన్సిలర్ భరత్, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ జ్యోతి, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ తులసి, పదో వార్డ్ కౌన్సిలర్ జుబేదు బేగం తదితరులు పాల్గొన్నారు.

## మూడవ వార్డులో కాలువ వెలికితీత పనులు




**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం మూడవ వార్డు నందు పెద్ద కాలువ గత కొన్ని రోజులుగా పూడిపోవడంతో మురుగునీరు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది. ఈ విషయాన్ని గమనించిన వార్డ్ కౌన్సిలర్ లలిత నరేందర్ జెసిబి ద్వారా కాల్వ వెలికితే పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని నూతన డ్రైనేజీల ఏర్పాట్లు సిసి రోడ్ల ఏర్పాటు గురించి పరిశీలించినట్లు ఆయన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆకుల కురుమూర్తి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో యూరియా కోసం రైతుల ధర్నా



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ఆదివారం యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. యాప్ బుకింగ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సకాలంలో యూరియా దొరకక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో కాకుండా పాత పద్ధతిలోనే రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు, విషయం తెలుసుకున్న కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రైతుల ధర్నా వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గువ్వల నోరు అదుపులో పెట్టుకో



**అచ్చంపేట, సూర్య టౌన్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నోరు అదుపులో పెట్టుకోవాలని బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం బల్మూరు మండలం తుమ్మంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ పై చట్టం తన పని తను చేసుకోబోతుందని దాన్ని రాజకీయ కోణంలో ముడి పెట్టొద్దని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డిసిసి కార్యదర్శి కషన్న యాదవ్, మార్కెట్ కమిటీ సభ్యులు నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ రాజు రావు,ఉపఅధ్యక్షులు మశన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, ఎల్లికంటి శ్రీనివాసులు, రాధాకృష్ణ, ఎల్లస్వామి, ఇమ్మడి సైదులు, గ్రామ అధ్యక్షులు జంగయ్య, యాదగిరి రావు, అనిల్ గౌడ్, మాక్సూద్,శేఖర్,లింగం, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో సమస్యల పరిశీలన







**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రం లో ఆదివారం ఎనిమిదో వార్డు నందు సమస్యలను వరిశీలించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి రాజేష్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో ఎక్కడ డ్రైనేజీ నిర్మించవలసి ఉన్నది సిసి రోడ్లు నిర్మించవలసి ఉన్నది పరిశీలించినట్లు వారు తెలిపారు. వార్డు అభివృద్ధికి కురిసే చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, దామోదర్, ఎస్టిడి శ్రీనివాసులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు వృథా కావు

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరుశరాముడు**

**- పెద్దకొత్తపల్లిలో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల దినోత్సవం**



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు పరుశరాముడు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొని అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పరుశరాముడు మాదిగ మాట్లాడుతూ, మాదిగ అమరవీరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని స్పష్టం చేశారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు వర్గీకరణ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే ఎస్సీ వర్గీకరణను సంపూర్ణంగా అమలు చేసి మాదిగ జాతికి, భవిష్యత్ తరాలకు న్యాయం చేయడమేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలను ఏబిసిడీ వర్గాలుగా విభజించి 58 కులాలకు సమాన న్యాయం చేసేలా శాస్త్రీయ విధానంలో అమలు చేసినట్లు తెలిపారు. అమరవీరులను ప్రతి మాదిగ బిడ్డ గుండెల్లో నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మృతి వీరుల త్యాగాలను జాతి ఎప్పటికీ మరవదని, వారి పోరాట స్ఫూర్తిని తరతరాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. మాన్యులు మంద కృష్ణ మాదిగ సారథ్యంలో సాగిన ఉద్యమ ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఆదుకోవాలని, ప్రతి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం, మూడు ఎకరాల భూమి, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వీరులకే కాకుండా, ఉద్యమంలో భాగమై అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. 30 సంవత్సరాల పాటు ఒక తరం ఉద్యమంలో భాగమై శ్రమించిందని, ఆ త్యాగాలు విలువైనవని గుర్తుచేశారు. రంగారెడ్డి జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు బాబు మాదిగ మాట్లాడుతూ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బాబు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు కడ్తాల అర్జున్ మాదిగ, జిల్లా నాయకులు ములకలపల్లి వెంకటయ్య, పసుపుల నిరంజన్, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యపై స్పందించిన ఎస్సై

**- స్వయంగా రోడ్డు గుంతలు పూడ్పించిన శ్రీనివాసులు**



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాసులు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అయిజ నుండి కర్నూలుకు వెళ్లే దారిలో రోడ్లుఅత్యంత దారుణంగా తయారై, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆయన చలించిపోయారు. ముఖ్యంగా పెద్దవాగు బ్రిడ్జి, దర్గా సమీపంలోని బ్రిడ్జి, మరియు పోలోని వాగు బ్రిడ్జి వంటి ప్రాంతాల్లో రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై సోషల్ మీడియా వేదికగా ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో అధికారులు ఉన్నారా లేదా అన్నట్లుగా పరిస్థితి తయారైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సై శ్రీనివాసులు స్పందించి, తన వంతు బాధ్యతగా జేసీబీ సహాయంతో మట్టిని తెప్పించి ఆ గుంతలను పూడ్పించారు. వాహనదారుల కష్టాలను తీర్చేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో రోడ్ల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని, ఇప్పటికైనా మేల్కొని వచ్చే వర్షాకాలం లోపు బ్రిడ్జి పనులను పూర్తి చేసి, రోడ్ల రూపురేఖలు మార్చాలని ప్రజలు మరియు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## నల్లమల్ల అడవి ప్రాంతంలో పర్యాటకులకు కనువిందు చేస్తున్న జంట పులులు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని టైగర్ రిజర్వ్ కేటీఆర్ పరిధిలోని ఫరహాబాద్ సఫారీ పర్యాటకులకు అరుదైన దృశ్యం కనువిందు చేసింది ఆదివారం సఫారీకి వెళ్ళిన పర్యాటకు ఆడ మగ పులులు ఒకేచోట జంటగా దర్శనం ఇచ్చాయి. వాటిని చూసిన పర్యాటకులు తమ చరవాణిలో ఫోటోలు చేసుకుంటూ మురిసిపోయారు. గతంలో డిఎఫ్ఓ రోహిత్ గోపిడి చేసిన కృషి వల్ల నల్లమలలో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అటవీ శాఖ సిబ్బంది ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757